'స్మార్ట్ కిడ్జ్'లో ముగిసిన సమ్మర్ క్యాంప్

ధ్రువీకరణ పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 27: ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ సోమవారంతో ముగిసింది. మ్యూజిక్, చెస్, డ్రాయింగ్, అబాకస్ వంటి పలు అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు కృష్ణచైతన్య ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రమాబాయి, బెల్లి లలిత వర్ధంతి

నివాళి అర్పిస్తున్న మహిళా నాయకులు

ఖమ్మం మే 27: బీఆర్ అంబేద్కర్ సతిమణి రమాబాయి, గాయని బెల్లి లలిత వర్ధంతిని సోమవారం వీరనారిమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రమాబాయి, బెల్లి లలిత చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహిళల హక్కుల సాధనకు, సాధికారతకు రమాబాయి, గాయని బెల్లి లలిత చూపిన మార్గం ఆదర్శ ప్రాయమన్నారు. కార్యక్రమంలో మామిడాల జ్యోతి, చందు, జ్యోతి, లలితా బాయి, త్రివేణి, భవాని, శృతి , ఉష, శ్వేత పాల్గొన్నారు.

మామిళ్లగూడెం, మే 27 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి త్యాగం మరువలేదని వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా కోశాధికారి సీహెచ్ సత్యావతి అన్నారు. సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం రమాబాయి వర్ధంతి సభ నిర్వహించారు. పీఆర్ దేవి, బి.మణి, టి.రమ్య, పి.లక్ష్మి, విజయ పాల్గొన్నారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో రమాబాయి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత రమాబాయి, బెల్లి లలిత చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూక్యా ఉపేంద్రబాయి, షేక్ నజీమా, యాక లక్ష్మి, నాగమణి, మామిడాల జ్యోతి, చందు, జ్యోతి పాల్గొన్నారు.

రాధాకృష్ణకు ఆర్థిక సాయం

సత్తుపల్లి టౌన్, మే 27: ఆర్‌కే ఫౌండేషన్ పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్న ఇనుపనూరి రాధాకృష్ణ(ఆర్‌కే) అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వాహిని పవర్ ఇన్‌ఫ్రా సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ గాయం అంజి ప్రసాద్ సోమవారం రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దూదిపాళ్ల రాంబాబు, గాదె చెన్నారావు, టోపి శ్రీను, మొండెద్దు కృష్ణారెడ్డి, ఎం ప్రసాద్, నాగభూషణం, సందీప్‌గౌడ్, రాజబాబు, రాయల కోటేశ్వరరావు, జమలయ్య పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

సత్తుపల్లి టౌన్, మే 27: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్టీఆర్ జయంతిని రాజకీయాలకు అతీతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగుజాతి కీర్తిని ప్రపంచస్థాయికి తెలిపిన మహావ్యక్తి అని కొనియాడారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వేముల ఎల్లమ్మ**, W/o : **వెంకటేశ్వర్లు**, **వయస్సు** : 41 సం॥లు, **వృత్తి** : వ్యవసాయ కూలి, **నివాసం** : ఇ.నెం. 1-30, దారేడు గ్రామం, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని, రఘునాథపాలెం మండలము, దారేడు రెవిన్యూ, దారేడు గ్రామ పంచాయితీ పరిధిలోని, దారేడు గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 1-29 (అసెస్మెంట్ నెం.35) యొక్క స్థలము విస్తీర్ణము : 242.00 చ॥గ॥ లేక 202.31 చ॥మీ॥, అందలో నిర్మించబడిన R.C.C. Roof House యొక్క నిర్మాణ వైశాల్యం : 212.44 చ॥అ॥ A.C. Sheet Roof House (Including Toilet) యొక్క నిర్మాణ వైశాల్యం : 225.28 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 777/2024** గల ఈ దాన దస్తావేజు స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాఇయితీ రోడ్డు, **పడమర** : బత్తుల వీరయ్య గారి గృహము, **ఉత్తరం** : బత్తుల సంగయ్య గారి వ్యవసాయ భూమి, **దక్షిణం** : బత్తుల వీరయ్య గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చింతలపూడి శ్రీలక్ష్మి**, W/o : **బలరామ్ నాగేశ్వరరావు**, **వయస్సు** : 37 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 5-100/2, వైఎస్ఆర్ వీధి, గౌరిగూడెం గ్రామం, సిద్దారం పోస్టు, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా, సిద్దారం గ్రామ పంచాయితీ, సిద్దారం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా గౌరిగూడెం గ్రామంలో ఉన్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 39/44/1 మింజుమలె ప్లాటు నెం. 25 దాఖలా 207 చ॥గ॥లు స్థలమునకు సరియగు 173.07 చ॥మీ॥ల, **డాక్యుమెంట్ నెం. 1736/2017** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 38 అడుగులు, **దక్షిణం** : ప్లాటు నెం. 24 దాఖలా స్థలము, ఆస్తి కొలత 49 అడుగులు, **పడమర** : ప్లాటు నెం. 18 దాఖలా స్థలము, ఆస్తి కొలత 38 అడుగులు, **ఉత్తరం** : ప్లాటు నెం. 26 దాఖలా స్థలము, ఆస్తి కొలత 49.3 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, **DEVARAGATLA SRINIVASA RAO** CHANGED MY NAME AS **DEVARAGATLA SRINIVAS**, S/o. DEVARAGATLA CHINNA VERAIAH, R/o. 2-31, BC COLONY, REGALLA, KOTHAGUDEM, B.K.DIST. 507101.
NT KMM

WANTED

★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

రావెళ్ళ శ్రీదివ్య, D/o. **రావెళ్ళ మాధవరావు**, నివాసం : ఇ.నెం. 15-8-846/1, శ్రీనగర్ కాలనీ, రోటరీనగర్, శ్రీ వెంకటేశ్వర నిలయం, ఖానాపురం హవేలి, ఖమ్మం జిల్లా అను నేను పాత బస్టాండ్ మండి స్టేషన్ రోడుకు పశ్చిమంగా హార్డమద్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ (**డాక్యుమెంట్ నెం. 23002/2006**) పోయినది. దొరికినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
Cell: 9666980061

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ప్రశాంతంగా పోలింగ్

జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేసి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటు ప్రాధాన్యతాక్రమంలో వేయాలి కాబట్టి, ఓటు ఇన్వాలిడ్ అవ్వకుండా ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. పట్టభద్రులందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కలెక్టర్ వి.పి గౌతమ్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 118 పోలింగ్ కేంద్రాల్లో ప్రతి రెండు గంటలకు ఒక సారి అధికారులు పోలింగ్ సరళిని ప్రకటించారు. ఉదయం 8 గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియలో ఉదయం 10 గంటలకు 13.01 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 30.06, 2.00 గంటలకు 49.00, సాయంత్రం 4.00 గంటలకు 65.54గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చివరి నిమిషంలో క్యూలైన్‌కు వచ్చిన ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందకు అవకాశం కల్పించడంతో జిల్లాలో ఓటింగ్ శాతం 67.63గా నమోదైంది. ప్రజాప్రతినిధులు, నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేసవి దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. తాగునీరు, వైద్య శిబిరం, షామియానాలు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

– నెట్‌వర్క్

ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ కమిషనర్

చింతకాని: పోలింగ్ సరళి తెలుసుకుంటున్న జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు

మధిర : దివ్యాంగుడిని తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

పెనుబల్లి: (కల్లూరు) ప్రభుత్వ కళాశాలలో..

వేంసూరు: బీఆర్ఎస్ శిబిరాన్ని సందర్శించిన సండ్ర


కొణిజర్ల: బీఆర్ఎస్ శ్రేణులతో మాట్లాడుతున్న తాతా మధు

కారేపల్లి: ఓటు వేసేందుకు నిల్చున్న పట్టభద్రులు

సత్తుపల్లి టౌన్: ఓటు వేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు

ముదిగొండ: బీజేపీ, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం

కూసుమంచి : చంటిపిల్లలతో వచ్చిన ఓటర్లు

రఘునాథపాలెం : బాలాజీనగర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కూసుమంచి : ఓటు వినియోగించుకుంటున్న పట్టభద్రుడు

వైరా రూరల్: ఓటు వేసిన బీఆర్ఎస్ నాయకులు బాణాల వెంకటేశ్వరరావు

కూసుమంచి : పర్యవేక్షణ చేస్తున్న ఆర్డీవో గణేశ్

ఎర్రుపాలెం : ఓటర్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న వైద్యసిబ్బంది

తిరుమలాయపాలెం : శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్న ఏసీపీ తిరుపతిరెడ్డి

బోనకల్లు: క్యూలో నిల్చొన్న మహిళా పట్టభద్రులు

ఖమ్మం రూరల్: బారులుతీరిన ఓటర్లు

ఖమ్మం రూరల్ : మండుటెండలో సైతం ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ఉమ

కొణిజర్ల: తమ పిల్లలతో కలిసి ఓటు వేసేందుకు వస్తున్న పట్టభద్రులు

ఆరోగ్య సహాయ కేంద్రాలను నిర్వహిస్తున్న వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది

పెనుబల్లి: బైసైకిల్‌పై వచ్చి ఓటు వినియోగించుకున్న పట్టభద్రుడు

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయలకు నివాళి

రాయల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి/పెనుబల్లి, మే 27: డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు వర్ధంతి సభ తల్లాడ మండలం మిట్టపల్లిలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితరులు హాజరై నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాపసభలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాయలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మంచి మిత్రుడు, నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. అలాగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా ఉంటూ శేషగిరిరావు పార్టీకి ఎనలేని సేవలు అందించారని, అలాంటి నేతను కోల్పోవడం పార్టీకి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో కొండబాల కోటేశ్వరరావు, పగడాల నాగరాజు, తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

ప్రాథమిక చికిత్స అందిస్తున్న 108 వాహన సిబ్బంది

చింతకాని, మే 27: కుటుంబ కలహాల నేపథ్యంలో మెట్టింటి వేధింపులు తాళలేక ఓ యువతి గొంతు కోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన చింతకాని మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని చిన్న మండవ గ్రామానికి చెందిన ఆత్మకూరి అనూష.. అదే గ్రామానికి చెందిన గోపీ కొంతకాలం క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. భర్త గోపీ కొంతకాలంగా మద్యం తాగుతూ భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. వివాహం జరిగిన నుంచి అత్త కూడా అనూషను వేధిస్తోంది. దీంతో కొద్దిరోజులుగా అనూష తన భర్త నుంచి దూరంగా ఉంటూ పుట్టింట్లో నివసిస్తోంది. ఈ క్రమంలో ప్రేమించి వివాహమాడిన భర్త.. తనను వేధిస్తుండడంతో అనూష జీవితంపై విరక్తి చెందింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సమయంలో ఇంట్లో ఉన్న పదునైన ఆయుధంతో గొంతు కోసుకొని బలవన్మరణానికి పాల్పడే ప్రయత్నం చేసింది. కుటుంబీకులు గమనించి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. 108 వాహన సిబ్బంది నండ్రు మనోహర్, గోపీకృష్ణలు ప్రాథమిక చికిత్స చేసి ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఎస్సై నాగుల్‌మీరా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి

పెనుబల్లి, మే 27: వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుమలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక చలమాల సూర్యనారయణ భవన్‌లో తడికమళ్ల చిరంజీవి అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఆర్థిక సాయాన్ని తక్షణమే అందించాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా మహిళలకు నెలకు రూ.2500, కల్యాణలక్ష్మి పథకం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. సమావేశంలో చిల్లిముంత సీతారాములు, రామకృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దమునగాలలో బీరప్ప కల్యాణం

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొణిజర్ల, మే 27: మండలంలోని పెద్దమునగాలలో కురుముల ఆరాధ్యదైవమైన బీరప్ప కామరాతి అమ్మవార్ల కల్యాణ వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 1.45 గంటలకు కులపెద్దలు దాడే శ్రీను, పతాని, చింతల లాలయ్య, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. బీరప్ప ఆలయంలో పూజలు నిర్వహించారు.

విద్యుత్ శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూం

మామిళ్లగూడెం, మే 27 : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గాలిదుమారం, అకాల వర్షం వల్ల ఎక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినా పరిష్కరించేందుకు వీలుగా జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు టీజీఎన్పీడీసీఎల్ ఎస్ఈ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గాలిదుమారం బీభత్సంతో ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడినా వెంటనే కంట్రోల్ రూంకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. గాలి ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు కనిపించిన వెంటనే వాటిని ముట్టుకోకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజలు, విద్యుత్ వినియోగదారులు కంట్రోల్ రూం నెంబర్-9440811252కు వెంటనే సమాచారం అందించాలన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

ఖమ్మం డివిజన్ ఏడీఏ శ్రీనివాసరావు

ఖమ్మం వ్యవసాయం, మే 27 : అధీకృత డీలర్లు నకిలీ విత్తరనాలు, నాణ్యత లేని విత్తనాలు రైతులకు అమ్మితే కఠినచర్యలు తప్పవని ఖమ్మం డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఏ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఖమ్మం అర్బన్ ఏవో బీ కిషోర్‌తో కలిసి నగరంలోని పలు విత్తనషాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం స్థానిక ఏడీ కార్యాలయంలో నగరంలోని పలు విత్తన కంపెనీలకు చెందిన డీలర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ నాణ్యమైన, స్వచ్ఛత కలిగిన విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలన్నారు. రైతులకు విత్తనాలు అమ్మిన సమయంలో విధిగా బిల్లులను అందజేయాలన్నారు. దీనిలో లాట్‌నెంబర్, గ్రామం, రైతుపేరు స్పష్టంగా ఉండాలని సూచించారు. ఆయా కంపెనీలకు సంబంధించిన విత్తనాలను శాంపిల్స్‌గా సేకరించి ల్యాబోరేటరీకి పంపించాలని ఏవోకు సూచించారు. నిబంధనలు పాటించని విత్తనషాపుల యజమానులు, డీలర్లపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఆయా కంపెనీల విత్తన డీలర్లు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి రూ.20 వేల వితరణ

మధిర, మే 27: మధిరలోని ఆర్‌కే ఫౌండేషన్ అనాథాశ్రమానికి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు రూ.20 వేలను వితరణ చేశారు. ఈ మేరకు ఆ చెక్కును సోమవారం సదరు ఆశ్రమ బాధ్యులకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ షుగర్ వైద్య నిపుణుడు డాక్టర్ చెరుకుమల్లి వసంత్‌కుమార్, వారి సోదరులు కిశోర్‌కుమార్, రమేశ్‌కుమార్, వినయ్‌కుమార్ సోమవారం మధిర చేరుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులకు చెక్కు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. అనాథలకు ఆశ్రయమిచ్చి వారిని ఆదుకుంటున్న ఆర్‌కే ఫౌండేషన్ సేవలు అభినందనీయమైనవని అన్నారు. నిస్వార్థ సేవలందిస్తున్న డోర్నాల రామకృష్ణను ప్రత్యేకంగా ప్రశంసించారు.

ధాన్యం కొనుగోళ్లను సత్వరమే పూర్తి చేయాలి

వైరాటౌన్, మే 27: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను సత్వరమే పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం బృందం వైరా వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చలపతిరావు, హరి వెంకటేశ్వరరావు, నర్సయ్య, శ్రీనివాసరావు, సుధాకర్, డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టభద్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు

సత్తుపల్లి టౌన్, మే 27: ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో పోలింగ్‌లో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్న పట్టభద్రులు, ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మాజీ ఎమ్మెల్యే సండ్ర సోమవారం కృతజ్ఞతలు తెలిపారు.